# మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్


రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగ సిఎం కెసిఆర్‌ను కలిసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి మర్యాద పూర్వకంగ నగరంలోని ప్రగతిభవన్‌కు వెల్లి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కలిసి పుట్టిన రోజు సందర్భంగ ఆయన నుంచి ఆశీస్సులను అందుకున్నారు. మంత్రి మల్లారెడ్డితో పాటు కుటుంబసభ్యులు మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, నాయకులు సిహెచ్ భద్రారెడ్డిలు కూడ సిఎం కెసిఆర్‌ను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. దీనికి ముందుగ నగరంలోని తాడుబందు హనుమాన్ దేవాలయంలో మేడ్చల్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. ఆ తరువాత మేడ్చల్ నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని మైసమ్మగూడలో మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రాంగణంలో త్రైలోక్య మహా చంఢియాగంను ఘనంగ నిర్వహించారు. అదే విధంగ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, నాయకులు చామకూర భద్రారెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి మల్లారెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టిన రోజు సందర్భంగ నిర్వహించిన యాగం పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**కోడంగల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** కోడంగల్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరిశీలించారు. శనివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్, ఆర్య నగర్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అదేవిదంగా పాత వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మధుసూధన్ యాదవ్, సరోజనమ్మ, విష్ణువర్దన్ పటేల్, ప్రతాప్‌రెడ్డి, బాకారం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## లోక్ అదాలత్‌లో 95 కేసుల పరిష్కారం


లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి

**తాండూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని తాండూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శివలీల అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం తాండూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శివలీల అధ్యక్షతన లోక్అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్‌లో 95కేసులు పరిష్కరించారు. క్రిమినల్ కేసులు (సిసి) 53, సమ్మరి ట్రయల్ కేసు(ఎస్‌టిసి) 01, క్రైమ్ 01, ఎక్సైజ్ కేసులు 08, నేరం అంగీకరించిన కేసులు 08, సివిల్ కేసులు 17, భరణం కేసులు(ఎంసి) 4, డ్రంక్ ఆండ్ డ్రైవ్ కేసులు2, చెక్ కేసులు1 పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. అదేవిదంగా రూ. 89,000 వివిధ కేసులలో కక్షిదారులు కోర్టుకు జరి మాన రూపంలో చెల్లించినట్లు పేర్కొన్నారు. ఉదయం కోర్టులో 1770 కేసులు పరిష్కరించగా రూ.1, 29,590 జరిమాన విధించినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజలు క్షేమంగా ఉండాలని హోమం

**-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి - మైసమ్మగూడలోని అగ్రికల్చర్ యూనివర్శిటిలో త్రైలోక్య మోహన చండీ హోమం**


మైసమ్మగూడలోని యూనివర్శిటీలో హోమాన్ని నిర్వయిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 9. ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పాడి పంటలతో వర్థిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నాడు. మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ప్రతీ సంవత్సరం బోయిన్‌పల్లిలోని నివాసంలో జరుపుకునే మంత్రి ఈ ఏడు వినూత్నంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీ ప్రాంగణంలో శనివారం కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి త్రైలోక్య మోహన చండీ హోమాన్ని పెద్ద ఎత్తున నిర్వయించారు. ప్రజలు ఆనందంగా ఉండాలని, రాష్ట్రంలో మూడో సారి బిఆర్‌ఎస్ విజయం సాదించి, సీఎం కేసీఆర్ మరో మారు ముఖ్యమంత్రి పదవి చేపట్టి హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ ఈ హోమాన్ని నిర్వహించానని ఈ సందర్భంగా మంత్రి పేర్కొని హోమాన్ని జరిపారు. అనంతరం గోమాతకు పూజ చేసి మొక్కలు నాటారు. కాగా పుట్టిన రోజు సందర్బంగా గుండ్లపోచంపల్లిలోని అపెరల్ పార్కు నుంచి యూనివర్శిటీ వరకు స్థానిక కౌన్సిలర్ పెంటయ్య మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు, కటౌట్లు, జెండాలు బారీగా ఏర్పాటు చేశాడు. దీంతో రోడ్డు, గ్రామం మొత్తం ఫ్లెక్సీలతో నిండిపోయింది. ఈ వేడుకలకు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని బిఆర్‌ఎస్ నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు వివేకానంద, బేతి సుభాష్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి సంస్థల యాజమాన్య సభ్యులు శాలిణి, డాక్టర్ ప్రీతి మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, గుండ్ల పోచంపల్లి మేడ్చల్, మున్సిపల్ చైర్మన్‌లు లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, దీపికా నర్సింహరెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కార్పోరేషన్ మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరికృష్ణ, రాజమల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, కౌడె మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.


మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ నేతలు

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు పట్టం..

**-ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు**
**-పల్లెలు మరింత అభివృద్ధి చెందేలా పంచాయితీ కార్యదర్శులు కృషి చేయాలి..**
**-గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి**


పంచాయితీరాజ్ ఇంనీరింగ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

**వికారాబాద్,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ పట్టం కట్టారని గనులు, భూగర్బ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లాలో నాలుగు సంవత్సరాల శిక్షణకాలం పూర్తి చేసుకున్న 309 మంది జూనియర్ పంచాయతీ సెక్రెటరీలకు పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలను మంత్రి మహేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. శనివారం పట్టణంలోని పంచాయితీరాజ్ ఇంనీరింగ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. పంచాయితీ కార్యదర్శులు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో అభివృద్ధి పనులు అమలు చేయడం వల్లనే దేశంలో తెలంగాణలోని పల్లెలకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాష్ట్రం పాలనా సౌలభ్యం కోసం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పంచాయతీల ఏర్పాటుతో పాటు కార్యనిర్వాక ఉద్యోగుల నియామకం కోసం కొత్తగా 9 వేలకు పైగా పంచాయతీ కార్యదర్శుల నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న 5,721 మంది పంచాయతీ కార్యదర్శులలో 5,038 మందికి పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలు జారీ చేస్తున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో 429 మందికి గాను 309 మంది జూనియర్ పంచాయతీ సెక్రటరీలకులకు పూర్తి కాలపు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న పంచాయతీ కార్యదర్శులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని మంద్రి మహేందర్ రెడ్డి సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో సీఎం కేసీఆర్ ప్రజల బాధలను అర్థం చేసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ఉత్తమంగా అందించిన సేవలకు ప్రతిఫలంగా గ్రామ కార్యదర్శులను రెగ్యులరైస్ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం తపనపడే సీఎం కేసీఆర్‌కు అందరం రుణపడి ఉండాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ అయిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులందరికి ప్రభుత్వ నిబంధనలు మేరకు అన్ని సదుపాయాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, మహేష్ రెడ్డి, రోహిత్‌రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్ అనంతరెడ్డి, ఎంపీపీ చంద్రకళ, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, పంచాయితీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు దుర్మార్గపు చర్య

**- షాద్‌నగర్‌లో ఏపి సిఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం**


ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కమ్మ సేవా సమితి సభ్యులు.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీ అధినేత, 14 సంవత్సరాల పాటు ఒక ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడిని అర్థరాత్రి వేళ అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్య అని షాద్‌నగర్ కమ్మ సేవా సమితి సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం షాద్‌నగర్ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి పట్టణ ముఖ్యకూడలీ వరకు జగన్ దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి ముఖ్యకూడలీలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు కమ్మ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నారని, అత్యంత సీనియర్ నాయకుడైన చంద్రబాబునాయుడిని అర్థరాత్రి వేళ అరెస్టులు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పౌరులకు జీవించే హక్కు లేకుండా, ప్రాథమిక హక్కులను కాలరాయడం, ప్రతిపక్షాల గొంతు నొకనకడం అక్కడి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నీచమైన పాలనకు అద్దం పడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒంటెద్దు పోకడలు ప్రజలందరూ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే ముఖ్యమంత్రి జగన్‌కు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రావు, పినపాక ప్రభాకర్, మలినేని సాంబశివరావు, బందారుపల్లి నాగేశ్వరరావు, కోళ్ల శివమోహన్‌రావు, శివయ్య, మలినేని శ్రీను, సురేష్, నువ్వుల రమేష్, మాకినేని వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లికి దారేది?

**-రైల్వే గేటు రెండు రోజుల పాటు మూసివేత**
**-రాకపోకలు బంద్**


మూసిన రైల్వే గేటు

**మర్పల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** రైల్వే గేటు మరమ్మత్తుల కోసం శనివారం సాయంత్రం 6గంటల నుండి సోమవారం 6గంటల వరకు రైల్వే గేటు మూసివేయడంతో మండల ప్రజలు వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు.మర్పల్లి మండలానికి ఒకవైపు రైల్వే పట్టాలు ఉండడంతో మండలానికి రావాలన్నా పోవాలన్నా ఒకే రహదారి ఉండడంతో ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు మండలం నుండి హైదరాబాద్ వికారాబాద్ జహీరాబాద్ సదాశివపేట్ పలు గ్రామాలకు పోవాలన్నా ఒకే దారి, దానికి గేటు ఉండంతో పోవడానికి రావడానికి మరోమార్గం లేకుండ పోయింది మండలానికి బస్సుల రాకపోకలు కుడా జరుగక పోవడంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు మండలం నుండి ఇతర గ్రామాలకు నగరాలకు వహనాలపై పోవాలంటె రెండు రోజుల పాటు ఆగి ఉండవలసిందే జహీరాబాద్ సంగారెడ్డి హైదరాబాద్ డిపో బస్సులు గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్నా చౌరస్తా నుడి తిరిగి పోతాయి ఇతర గ్రామాలకు పోవాలటే రావాలంటే గ్రామం నుండి ఒక్కటి రెండు కిలో మీటర్లు నడవవలసి వస్తుందని అంటున్నారు మండలానికి మరో దారి లేకపోవడంతోనే ఇలాంటి ఆబ్బందులు వస్సున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు.

**మండలానికి మరోదారి నిర్మించాలి :** మండలానికి ఒక్కవైపు రైల్వే పట్టాలు ఉండడంతో మండలంలోకి రావాలన్నా పోవాలన్నా ఒకేదారిఉండడంతో ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని ముందు ముందు ఇలాంటి పరిస్థితులు రాకుండా మర్పల్లి మండలానికి రైల్వే పట్టాల పైనుండి కాని అండర్ గ్రౌండ్ కాని రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# తుక్కుగూడలో తీవ్ర ఉద్రిక్తం

**- మరో పాతబస్తీగా మార్చాలని చూస్తున్నారని బిజెపి నాయకుల ధర్నాలు**
**- స్థానిక లబ్ధిదారులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్**
**- పలువురు బిజెపి నాయకులను అరెస్టులు చేసిన పోలీసులు**


బీజేపీ పార్టీ నాయకులను అరెస్టులు చేస్తున్న పోలీసులు.

**మహేశ్వరం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త) :** మహేశ్వరం నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బేడ్ రూం ఇండ్లు స్థానికులకు కాకుండా హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఒక వర్గానికి మాత్రమే కేటాయించడం తగదని, అధికార పార్టీ నియంతృత్వ పోకడలను ఎంత మాత్రం సహించబోమని బీజేపీ పార్టీ నాయకులు తుక్కుగూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శనివారం బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి భారీగా లబ్ధిదారులు, బీజేపీ పార్టీ నాయకులు తరలి రావడంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అందెల శ్రీరాములు, బీజేపీ పార్టీ నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల అరెస్టులను అడ్డుకునే క్రమంలో కొంత మంది యువ కులపై పోలీసులు తీవ్రంగా కొట్టారు. వందలాది మంది పోలీసులు శ్రీరాములు యాదవ్ చుట్టుముట్టి నిరంకుశ దోరణితో బలవంతంగా అరెస్టు చేశారు. ఫహాడీ షరీఫ్, బాలాపూర్, మీర్పేట్, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం తదితర పోలీస్‌స్టేషన్లకు తిప్పుతూ చివరాకరికీ అబ్దుల్లాపూర్ పీఎస్‌కు తరలించినట్లు పార్టీ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గానికి వలసపక్షీ రావడం వల్ల భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎంఐఎం ఓవైసీ ఆదేశాలతో మంత్రి సబితాఇంద్రారెడ్డి పాత బస్తీ నుంచి ఓ వర్గాన్ని తీసుకొచ్చి ఇక్కడ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానికంగా భూములు కోల్పోయిన వారికి కాకుండా ఓట్ల కోసం ఇతర ప్రాంతాలకు చెందిన పాతబస్తీ వాసులతో డబుల్ బెడ్ రూం ఇండ్లు నింపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు వచ్చే వరకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. అధికార పార్టీ అడుగులకు మడుగులు వత్తున్న పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించటం మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. మేమేమి నియమాలకు విరుద్ధంగా మాట్లాడటం లేదని, అవసరమైతే ముందుగా తుక్కుగూడ ప్రాంతంలో ఉన్నటువంటి ముస్లీం కుటుంబాలకు, ఇతర అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ఆతర్వాత మహేశ్వరంలో ఉన్నటువంటి వాళ్లకు ఇవ్వండి అని అన్నారు. అదేవిధంగా అనంతరం మిగిలిన వాటిని రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి వాళ్లకు ఇవ్వండి అని ఆయన సూచించారు. ముందు స్థానికులకు కేటాయించి ఆ తరువాత పర్సంటెజీ ప్రకారం వారెవరైనా సరే మైనార్టీ కానివ్వండి. మెజార్టీ ప్రకారం ఏ పర్సంటెజీ అయితే ఉందో దానిని మెయిన్‌టేన్ చేసుకుంటూ మీరు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించండి అంటూ ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం, స్థానిక డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ధరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.


పోలీస్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

# విద్యాశాఖలో సర్వశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు వెట్టిచాకిరి

**-ప్రభుత్వం కనీసం టైం పేస్కేల్ ఇవ్వాలి**
**-కలెక్టరేట్ ఎదుట రిలే నిరహారదీక్షలు**
**-మద్దతు తెలిపిన జిల్లా పిఆర్‌టియు టిఎస్,జిల్లా టిఎస్.యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

విద్యాశాఖలో సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని వెట్టి చాకిరి చేస్తున్నట్లు చెప్పవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ ఉద్యోగులకు టైం పేస్కేల్ ఇవ్వాలని కనీస వేతనం అందించాలని మేడ్చల్ జిల్లా పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్ కోరారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగ విద్యాశాఖలో సర్వశిక్ష అభియాన్ కింద కాంట్రాక్టు ఉద్యోగులుగ పనిచేస్తున్న వారు రిలే నిరహారదీక్షలు చేస్తున్నారు. వీరికి మద్దతుగా జిల్లా పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు వై.రామేశ్వర్ గౌడ్,పలువురు ఉపాధ్యాయ నాయకులు విచ్చేసి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం పనికి తగ్గ వేతనం అందించాల్సిన అవసరం ఉందని, ఏళ్ల తరబడిగా సర్వశిక్ష అభియాన్ పథకం కింద కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్న వారిని వెంటనే ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఎంఇఓ కార్యాలయాల్లో, విద్యాశాఖలో ఎక్కువగా కాంట్రాక్టు ఉద్యోగులు తక్కువ వేతనాలతో కష్టపడి చేస్తారని, ఉపాధ్యాయుల వేతనాలు, బిల్లులు, ఇతర పనులు కూడ చేయటం జరుగుతుందని ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులర్ చేయాలని ఆయన కోరారు. కంప్యూటర్ ఆపరేటర్స్, కాంప్లెక్స్ సిఆర్‌పిస్, మెసెంజర్స్ పలువురు రిలే నిరహారదీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ రిలే నిరహార దీక్ష కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సర్వశిక్ష అభియాన్ జెఎసి అధ్యక్షులు డి.శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.మల్లేశ్, ఉపాధ్యక్షులు కృష్ణ, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

**..విద్యాశాఖ కాంట్రాక్టు ఉద్యోగులకు జిల్లా టిఎస్ యుటిఎఫ్ మద్దతు**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరహారదీక్షలు చేస్తున్న సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు మేడ్చల్ జిల్లా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు జయసింహారెడ్డి, టిఎస్ యుటిఎఫ్ శామీర్‌పేట మండల అధ్యక్షులు పి.తిరుమలేశ్‌లు పాల్గొని టిఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు పలుకుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాశాఖలో సర్వశిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలకు కూడ తమ సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలు స్పందించాలని న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. దీనిలో పలువురు సర్వశిక్ష ఉద్యోగులు పలువురు రిలే నిరహారదీక్షలు పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రిలే నిరహారదీక్షలో మద్దతు పలికి మాట్లాడుతున్న జిల్లా పిఆర్‌టియుటిఎస్ అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్, పాల్గొన్న ఉపాధ్యాయ నాయకులు

## చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

**-జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి శేఖర్**

**కొడంగల్ సెప్టెంబర్9,ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం అని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి శేఖర్ అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయంగా 14 సంవత్సరాల పాటు ఎలాంటి మచ్చ లేకుండా ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు.ఆయన ఆశయాలు నచ్చి రాబోవు రోజుల్లో వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.46 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన భావి తరాల భవిష్యత్తుకై బంగారు బాట వేసిన ముందుచూపు కలిగిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.నిజాయితీకి నిలువెత్తు రూపమైన ఆయన ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక ఇలాంటి కుయుక్తులు పన్నడం సరికాదని అవసరమైతే తెలంగాణలో కూడా ఉద్యమాన్ని లేవదీస్తామని ఆయన హెచ్చరించారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం


మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు

**కడ్తాల్,సెప్టెంబరు 09 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలం రవిచేడ్ గ్రామంలో నక్కపోతు లక్ష్మయ్య, న్యామతాపూర్ గ్రామంలో పద్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ సంరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఇద్దరి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున ఇద్దరి కుటుంబాలకు రూ. 10 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ భారతమ్మ విజయమ్యగౌడ్, జనార్ధన్‌రెడ్డి, కలీమ్, రాజుక్, సాబేర్, నరసింహ, ఇమ్రాన్‌బాబా, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఛండి యాగంలో పాల్గొన్న నాయకులు,ప్రజాప్రతినిధులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**
మేడ్చల్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహించిన త్రైలోక్య ఛండి యాగం పూజా కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. శనివారం మంత్రి మల్లారెడ్డిని జన్మదినం సందర్భంగ పలువురు బిఆర్‌ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి మల్లారెడ్డి నిర్వహించిన యాగం పూజా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. దీనిలో తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, పార్టీ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు,కోఆప్షన్‌సభ్యులు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు వెళ్లి కలిసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగ శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్ ఎంపిపి సుజాత, మండల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు వెళ్లి మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారిక మురళీగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్, శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, వంగ నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మంత్రి మల్లారెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గురుకుల కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి


శామీర్‌పేటలోని గురుకుల డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్, అధ్యాపకులు,విద్యార్థులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం శామీర్‌పేటలోని ఆ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగ ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి స్మరించారు. తెలంగాణ ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయులని అన్నారు. తన భావాలను తెలంగాణ యాసలతో సులువుగా అందరికి తెలియజేసిన మహనీయుడు తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు. ఈ సందర్భంగ విద్యార్థులు కాళోజీ నారాయణరావు జన్మదిన వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. విద్యార్థులు తమ ఉపన్యాసాలతో పాటు ఆటపాటలతో అలరించారు. దీనిలో ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛండీహోమంలో ఘట్‌కేసర్ ప్రజాప్రతినిధులు, నేతలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూ మల్లారెడ్డి తన 71వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన త్రైలోక్య మోహన చండీహోమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మైసమ్మగూడ లోని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ కళాశాల మైదానంలో మంత్రి కుటుంబం ఆధ్వర్యంలో త్రైలోక్య మోహన చండీహోమం నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు వెళ్లి హోమంలో కూర్చొని పూజలు చేశారు. మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, బేతాల నర్సింగ్ రావు, నాయకులు రాఘవరెడ్డి, హరిశంకర్, మల్లికార్జున్‌రాజు, నరేశ్‌గౌడ్, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


చండియాగంలో మంత్రి మల్లారెడ్డితో పాటు పాల్గొన్న ఘట్‌కేసర్ మున్సిపల్ నాయకులు

# దడ పుట్టిస్తున్న రోడ్డు

**-శాశ్వత మరమ్మతులు కరువు**
**-చినుకు పడితే బురదమయం**
**-గుంతల్లో నిలిచి ఉంటుంది నీరు..తరచూ ప్రమాదాలు**
**-పట్టించుకోని అధికారులు**


అధ్వానంగా తయారైన రోడ్డు


రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

**ధారూర్ సెప్టెంబర్9,ప్రభాతవార్త :**
రహదారులు అధ్వానంగా మారాయి.చినుకు పడితే దారులు బురదమయంగా మారుతున్నాయి.రోడ్లపై భారీ గుంతలు ఏర్పడి ,వాన నీటితో అవి కుంటలను తలపిస్తున్నాయి.గుంతలు కోతకు గురైన చోట మరమ్మతులు చేయాల్సి ఉండగా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ధారుర్ మండల పరిధిలోని నాగసన్‌పల్లి గ్రామ సమీపంలో రైల్వే క్రాసింగ్ వద్ద సిసి రోడ్డు వేయాల్సి ఉండగా కంకర వేసే వదిలేశారు.కంకర రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది.చిన్నపాటి గుంతలు ఉన్నపుడే వాటిని శాశ్వతంగా బాగు చేయకపోవడంతో రోజురోజుకు గుంతలు పెరిగి అధ్వానంగా తయారైంది.వర్షాకాలంలో ఆ గుంతల్లో నీరు నిలబడడమే కాకుండా రోడ్డుపై కూడా నీరు నీలబడడంతో ఆ రోడ్డు మీద వెళ్లే వాహన చోదకులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్‌బి అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# లోక్ అదాలత్‌కు మంచి స్పందన


ఆమనగల్లు కోర్టులో నిర్వహిస్తున్న లోక్ అధాలత్ కార్యక్రమం

**ఆమనగల్లు, సెప్టెంబర్09, ప్రభాతవార్త:**
ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన లోక్ అధాలత్ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అధాలత్‌కు హాజరై సమస్యలను రాజీ మార్గంలో పరిష్కరించుకుని పోలీస్‌కేసుల నుండి విముక్తి పొందారు. ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు కేసుల పరిష్కారానికి పెద్ద సంఖ్యలో బాధితులు హాజరైనారు. లోక్ అధాలత్ చైర్మన్, న్యాయమూర్తి కాటం స్వరూప సమక్షంలో బాధితులు రాజీ మార్గంలో ఇరువర్గాల అంగీకారంతో కేసుల ఉపసంహరణతో విముక్తి పొందారు . ఈమేరకు క్రిమినల్ 124, ఈ పెట్టి 2207 కలుపుకుని మొత్తం 2331 కేసులకు రాజీ మార్గంలో పరిష్కారం పొందారు. కాగా లోక్ అధాలత్ కార్యక్ర మంలో ఆమనగల్లు సిఐ వెంకటేశ్వర్లు, ఆమనగల్లు ఎస్సై బల్‌రాంనాయక్‌లు లోక్ అధాలత్ మెంబర్ దుడ్డు ఆంజనేయులు తోపాటు లక్ష్మణశర్మ, మల్లేపల్లి జగన్, మధు, గణేశ్, సంతోష్, విద్యావతి, మల్లేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం....**
ఆదివారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కాటం స్వరూప పలువురులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18నుండి 24 ఏళ్ళ యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యా, ఉపాధి రంగాల పట్ల వారిపై తల్లిదండ్రుల ఒత్తిడి అధికమే దానికి గల కారణమని ఆమె వివరించారు. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి తీసుకురావద్దని, వారి ఆసక్తి కల్గిన రంగాలలో వారిని ప్రోత్సహిస్తే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావని ఆమె వివరించారు. ఆత్మవిశ్వాసంతో తమ కలలను సాకారం చేసుకోవాలని న్యాయమూర్తి స్వరూప సూచించారు.

# మంత్రి మల్లారెడ్డి జన్మదినం..రోగులకు పండ్లు పంపిణీ


ఘట్‌కేసర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్‌పార్టీ నాయకులు

**-మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఘట్‌కేసర్‌లో రోగులకు పళ్లు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి మల్లారెడ్డి ఆహర్నిషలు కృషి చేస్తున్నారని ఆయనకు మరోసారి సీఎం కేసీఆర్ టికెట్ ఇచ్చారని ప్రజలు మంత్రికి మద్దతు తెలిపాలని కోరారు. అనంతరం మున్సిపల్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో మంత్రి నివాసానికి వెళ్లి శాలువా, పూలదండలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ కోట్యానాయక్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజినేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ, బేతాల నర్సింగ్‌రావు, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు హరిశంకర్, నరేశ్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సిరాజుద్దిన్, విజయ్‌గౌడ్, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మచారీ, మాధవరెడ్డి, మురళీ, మంజుల, ఖలీల్ అక్రమ్, మల్లికార్జున్‌రాజు, కమలమ్మ, యాదగిరి, నవీన్, ఏసురమేశ్, సురేందర్, అశోక్, సిరాజ్, జాషవా, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలను దొంగిలించిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**-అనతి కాలంలోనే కేసును ఛేదించిన వికారాబాద్ పోలీసులు**


పట్టుపడ్డ అంతరాష్ట్ర దొంగల ముఠా

**పూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**
రాత్రి సమయంలో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను పట్టుకొని అరెస్టుచేసిన సంఘటన శనివారం వికారాబాద్ జిల్లా చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పరిగి డిఎస్‌పి కరుణా సాగర్‌రెడ్డి కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన మల్కాపురం రాములు అనే గొర్లకాపరి గత నెల 28వ తేదీన తన మందనుండి 20గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు.ఈ మేరకు కేసునమోదు చేసుకున్న చెన్‌గోముల్ పోలీసులు జిల్లా ఎస్‌పి ఎన్ కోటిరెడ్డి ఆదేశానుసారం పరిగి సిఐ వెంకటరామయ్య అద్వర్యంలో ఎస్‌ఐ గిరి,సిసిఎస్ పోలీస్ బృందం సమన్వయంతో సిసిటివి పుటేజీల ఆధారంగా హైద్రాబాద్‌లోని జియాగూడ మార్కెట్‌లో గొర్రెలను విక్రయిస్తున్న ఉప్పరి రామాంజనేయులు,ఉప్పరి బొడ్డన్న,లక్కందిన్నె గ్రామం,దేవనకొండ మండలం కర్నూలు జిల్లా, షేక్ బడేషావలి,సయ్యద్ బడేషావలి,బోయ సురేష్ కర్నూలు జిల్లా ఆధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా,గొర్రెలను దొంగిలించిన విషయాన్ని ఒప్పుకున్నారు.ఈ ముఠా నుండి ఓ బొలెరోవాహనంతో పాటు 5 సెల్ ఫోన్‌లు,20 గొర్రెలను స్వాధీన పరుచుకున్నామని,ఈ ముఠా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధితోపాటు తెలంగాణ,ఇతర రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు.ఇట్టి మూఠాకు చెందిన శేషగిరి వీరేష్,కప్ప రగన్న, బోయ నంధు,గొల్ల ఉరుకుండు అనే వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు.గొర్రెల దొంగలనం కేసును ఛేదించిన పోలీస్ సిబ్బంధిని జిల్లా ఎస్‌పి అభినందించినట్లు డిఎస్‌పి వివరించారు.

## ఖానాపూర్‌లోని శివాలయానికి 5 ఎకరాల స్థలంను కేటాయించాలి

నార్సింగి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని ఖానాపూర్ రాజన్న గట్టుపై ఉన్న శివాలయానికి 5.ఎకరాల స్థలాన్ని వదిలిపెట్టాలని గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. తెలంగాణ ప్రభుత్వం కోకాపేట్ గుట్టలపై ఉన్న ప్రభుత్వ భూమిని డెవలప్ చేసి ఇటీవల ప్లాట్ల రూపంలో వేలం వేసింది. మొదట చేసిన అలైన్‌మెంట్‌లో ఖానాపూర్ రాజన్నగుట్టపై ఉన్న శివాలయానికి 5.ఎకరాల స్థలాన్ని వదిలిపెట్టినట్లు చూపించి, తాజాగా ఆలయ భూమిని సైతం వేలంలో ఒకరికి ప్లాటుగా మార్చి చూపించారని, దీంతో సదరు వ్యక్తి చదును చేసేందుకు వస్తే తామంతా కలిసి అడ్డుకున్నామని గ్రామస్థులు పేర్కొంటున్నారు. శనివారం మాజీ సర్పంచ్‌లు, పుర ప్రముఖులు, దేవాలయ కమిటీ ప్రతినిధులు, యువకులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున రాజన్నగుట్టపైకి వచ్చి ఆందోళన చేశారు. ఓం నమఃశివాయ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ త్రేతాయుగం నుంచి రాజన్నగుట్టపై శివాలయం ఉందని, ఇక్కడే అరణ్య వాసానికి వచ్చిన సీతారాములు శివుడికి పూజలు చేశారని మా పూర్వీకులు చెప్పారని వివరించారు. ఇంతటి చారిత్రక ఆలయానికి సంబంధించిన భూములను అభివృద్ధి పేరుతో లాక్కోవడం తగదని, ఆలయ భూములను కాపాడుకునేందుకు రెవెన్యూ, హెచ్‌ఎండిఏ అధికారులతో పాటు ఎమ్మెల్యే, మంత్రులు, కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తామని స్పష్టం చేశారు. జైలుకెళ్లేందుకు సిద్ధమే కాని ఆలయ భూమిని వదిలేందుకు సిద్దంగా లేమని మల్లేష్ స్పష్టం చేశారు. అనంతరం కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని నాశనం చేస్తూ గుట్టలను తొలచి ఆదాయం కోసం అమ్ముకోవడం దారుణమని, ఆఖరికి దేవాలయ భూములను కూడా లాక్కోవాలని చూస్తుండడం అన్యాయమన్నారు. ఆరు నూరైనా ఆలయ భూములను కాపాడుకొని తీరుతామని స్పష్టం చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ గండయ్య ముదిరాజ్ మాట్లాడుతూ గతంలో ఇంద్రారెడ్డి, సబితారెడ్డిలు ఈ గుట్టపై ఉన్న శివాలయాన్ని దర్శించుకొని నామినేషన్లు వేశారని గుర్తు చేశారు. శతాబ్దాల నుంచి ఉన్న ఆలయ భూముల జోలికి వస్తే గ్రామం అగ్నిగుండం అవుతుందని, గ్రామస్థులమంతా కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. దేవాలయ కమిటీ ప్రతినిధులు తలారి రాములు, మన్నె సురేష్ ముదిరాజ్, దుద్దాల రాజు మాట్లాడుతూ శివనామ స్మరణంతో మారుమ్రోగే శైవక్షేత్రం రాజన్నగుట్ట అని పేర్కొన్నారు. భవిష్యత్తులో చిన్న శ్రీశైలంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఇక్కడికి వచ్చిన మహర్శులు సూచించారన్నారు. కోకాపేట్ గుట్టపై కులానికి 5.ఎకరాలు కేటాయించిన తెలంగాణ సర్కారు అన్ని కులాల ప్రజలమంతా సమిష్టిగా కలిసి వచ్చి కొలిచే శివాలయానికి ఉన్న 5.ఎకరాల భూమిని లాక్కోవలని చూడడం విడ్డూరంగా ఉంద న్నారు. మేము అభివృద్ధికి సహకరిస్తామని, ఆలయం జోలికి వస్తే ఆందోళన చేస్తామని, అభివృద్ధికి అడ్డ పడుతామని హెచ్చరించారు. గుడికి 5.ఎకరాల స్థలాన్ని వదలిపెట్టాలని, రాకపోకల కోసం రోడ్డుకు స్థలాన్ని వదిలిపెట్టి ఎన్ని ప్లాట్లు చేసుకున్నా మాకు అభ్యంతరం లేదన్నారు.

## గుంజ శ్రీనివాస్‌కు కుత్బుల్లాపూర్ టిక్కెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: అత్యంత వెనుకబడిన కులమైన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన గుంజ శ్రీనివాస్‌కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిక్కెట్‌కు కేటాయిం చాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి సంఘాల నేతలు కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశాయి. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి గుంజ శ్రీనివాస్ కృషి చేస్తున్నారని ఆయన టిక్కెట్ కేటా యిస్తే తామంతా ఆయన వెంటే ఉండి గెలిపిస్తామని, ఆయన సునాయసంగా విజయం సాధిస్తారని సంఘాల నేతలు స్పష్టం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ బిసి సంఘాల ఐక్యవేదక కన్వీనర్ జి.ఐలయ్య గౌడ్ అధ్యక్షతన వహించగా సమావేశంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్, ప్రముఖ కార్మిక నేత గోల్లపల్లి దయానందరావు, వివిధ సంఘాల నేతలు సంజీవరావు, ఎంఎ హమీద్, ఒగిరాల సృజనమ్మ తదితరులు మాట్లాడుతూ మూడు దశాబ్ధాలు పాటు ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడిగా, అఖిల భారత వడ్డెర సంక్షేమ సం ఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ పనిచేశారని తెలిపారు. 56 శాతం జనాభ ఉన్న బిసిలకు బిఆర్ఎస్ పార్టీ బిసిలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. కనీసం కాంగ్రెస్ పార్టీ అయిన బిసిలకు న్యాయం చేయాలని శ్రీనివాస్‌కు టిక్కెట్ కేటాయిస్తే రాష్ట్ర లో ఉన్న 40 లక్షల మంది వడ్డెర కులస్తులు కాంగ్రెస్ పార్టీ వెన్నుంటే ఉండి విజయం కోసం పాటుపడతారని చెప్పారు. గత 9సంవత్సరాలలో వడ్డెర కులస్తులకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదని, గతంలో కాంగ్రెస్ పార్టీ వడ్డెర కార్పోరేషన్‌నను ఏర్పాటు చేసి నిధులు కేటాంచిందని, వడ్డెర భవనానికి స్థలాన్ని కేటాయించిందని వారు తెలిపారు. శ్రీనివాస్‌కు టిక్కెట్ ఇవ్వాలని త్వరలో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి కూడా విజ్ఞప్తి చేస్తామన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది: సర్పంచ్


చౌదరిగూడలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయవృత్తి పవిత్రమైనదని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్ కాలనీలోని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నారపల్లి, చౌదరిగూడ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ సీనియర్, ఉత్తమ ఉపాధ్యాయులను సర్పంచ్ చేతుల మీదుగా శాలువా, పూలదండలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లపైనే ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని టీచర్లు విద్యా భోధన అంకితభావంతో చేసి ఉత్తమ ఫలితాలను తీసుకురావడానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, వార్డుసభ్యులు మంద స్వామిదాస్, ఎన్‌సీటిఏ అధ్యక్షులు పి.రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.రమేశ్, గౌరవ సలహాదారులు ఎం.సత్యం, పి.శ్రీనివాస్, జి.రాములు, కోశాధికారి పి.లక్ష్మినరసయ్య, సారయ్య, క్రిష్ణమూర్తి, శివనారాయణ, నరేందర్, ప్రభాకర్, కవిత, సుజాత, సత్యనారాయణ, గౌస్‌పాషా, భాస్కర్, సత్యం, శ్రీనివాస్, నరహరి, అంజయ్య, అంజనేయులు, నాయకులు సందీప్‌రెడ్డి, శ్రీమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రబాబుని అక్రమంగా ఆరెస్టు చేయడం దారుణం

**తాండూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**
టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును తలాతోక లేని కేసులలో అక్రమంగా ఆరెస్టు చేయడం దారుణమని తాండూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ఠాకూర్ సూరజ్‌సింగ్ అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును పోలీసులు ఆరెస్టు చేయడాన్ని శనివారం ఆయన ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. టిడిపి అధినేత చంద్రబాబుని అక్రమంగా ఆరెస్టు చేసి వైసిపి ప్రభుత్వం ఆనందం పొందుతుందని అన్నారు. చంద్రబాబు ఆరెస్టును తట్టుకోలేక ఇద్దరు కార్యకర్తలు గెండెపోటుతో చనిపోయినట్లు తెలుస్తుందని.. ఈ విషయం చాలా బాధాకరమని అన్నారు.

## నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం

**-శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపిపి లక్ష్మినారాయణ**

**శామీర్‌పేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**
టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎపి ప్రభుత్వం (పోలీసులు) అరెస్ట్ చేయటం అప్రజాస్వామికమని శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ వైస్‌ఎంపిపి వి.లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శనివారం తెల్లవారు జామున మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడును ఎపి ప్రభుత్వం పోలీసులు అరెస్ట్ చేయటాన్ని ఆయన తీవ్రంగ ఖండించారు. 14సంవత్సరాల పాటు సిఎంగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఎపిలోనూ సిఎంగా గతంలో పనిచేసిన నారా చంద్రబాబునాయుడును పథకం ప్రకారం కుట్రపన్ని అరెస్ట్ చేయటం దారుణమన్నారు. ఎపిలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నారని, కక్ష రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. రాత్రి సమయంలో కాపు కాసి తెల్లవారు జామున అరెస్ట్ చేయటం శోచనీయమన్నారు. దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నామని, రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేశారని ఆయన విమర్శించారు. తెలుగు ప్రజలు మాత్రం రాజకీయ కక్షగానే భావిస్తున్నారని, టిడిపి బలోపేతం కావటంతో పాటు చంద్రబాబునాయుడుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అరెస్ట్ చేయించారని దీనిని తీవ్రంగ ఖండిస్తున్నట్లు మాజీ వైస్‌ఎంపిపి వి.లక్ష్మినారాయణ పేర్కొన్నారు.

## నేడు లింగాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం లింగాపూర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వెంకటాపూర్ నీలిమ ఆసుపత్రి సీఓఓ నీలిమ తెలిపారు. లింగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు శిబిరం జరుగుతుందని తెలిపారు. బీపీ, షుగర్, గుండె, ఇతర సమస్యలకు సంబంధించి వైద్యులు అవసరమైన పరీక్షలు చేసి మంధులు ఉచితంగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. శిభిరంలో పేరు నమోదు చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి 50 శాతం రాయితీ ఆరోగ్య కార్డులను అందజేస్తామని ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నీలిమ కోరారు.

## చంద్రబాబు అరెస్ట్‌తో టీడీపీ శ్రేణుల ఆందోళన


ఘట్‌కేసర్‌లో ఆందోళన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబునాయుడుని ఏపీ పోలీసులు అరెస్ట్ చేయడంతో శనివారం ఘట్‌కేసర్‌లో టీడీపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీడీపీ జెండాలు పట్టుకొని ఏపీ సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల టీడీపీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై నిరసన వ్యక్తం చేశారు. ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం చంద్రబాబుపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తూ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, వేణుగోపాలరావు,పాటిసురేందర్‌రెడ్డి, టి.మహేశ్, మడ్డి రాముగౌడ్, మధు, అంకయ్య పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి పవన్‌నాయక్ శుభాకాంక్షలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు శనివారం మంత్రి మల్లారెడ్డిని కలిశారు. కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి 71వ పుట్టినరోజు సందర్భంగా నాయకులు వెళ్లి శాలువాతో మంత్రిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఘణాపూర్ మాజీ ఉపసర్పంచ్ బోనకూర్తి అర్జున్, ఫకీర్‌టెక్యాకు చెందిన వార్డుసభ్యులు-మండల ఎస్‌టీ సెల్ అధ్యక్షులు వర్త్య పవన్‌నాయక్, గ్రామ ప్రధాన కార్యదర్శి సురేశ్‌నాయక్, సుమన్ తదితరులు మంత్రిని కలిశారు.

## మంత్రికి ధర్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి శనివారం మంత్రి మల్లారెడ్డిని కలిశారు.రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి 71వ జన్మదినం సందర్భంగా ధర్మారెడ్డి మంత్రిని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి మంత్రి మల్లారెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయనకు ప్రజల మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని ధర్మారెడ్డి పేర్కొన్నారు.


ఘట్‌కేసర్ మున్సిపల్ చైల్డ్‌గైడెన్స్ సెంటర్‌లో మంత్రి మల్లారెడ్డి జన్మదిన సందర్భంగా మానసిక వికలాంగులతో కేక్ కట్ చేసి తినిపించి ఆహారప్యాకెట్లు, నీటిబాటిళ్లను పిల్లలకు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు శశికల, మల్లేశ్, జహంగీర్, నరేశ్‌యాదవ్ తదితరులు

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు



**తలకొండపల్లి సెప్టెంబర్9,ప్రభాతవార్త :** తెలంగాణకు పెట్టుబడులు,స్థానికులకు ఉపాధి లక్ష్యంగా అమెరికా మరియు దుబాయ్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వరాష్ట్రానికి వచ్చిన మంత్రి కెటిఆర్‌ను శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హులైన ప్రతి నాయిబ్రహ్మణుడికి బిసిబంధు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయిబ్రహ్మణ సంఘం నాయకులు

**తలకొండపల్లి సెప్టెంబర్9,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి నాయిబ్రహ్మణుడుకి బిసి బందు ఇవ్వాలని నాయిబ్రహ్మణ మండల అధ్యక్షుడు కానుగుల నర్సింహ్మ డిమాండ్ చేశారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో నాయిబ్రహ్మణ మండల కమిటీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....బిఆర్ఎస్ ప్రభుత్వం నాయిబ్రహ్మణులను విస్మరించిందని పేరుకు మాత్రమే బిసిబంద్ కాని బిసి బంద్ బిఆర్ఎస్ బంద్‌గా మారిందని మండలంలో 200 పైగా దరఖాస్తులు చేసుకుంటే కేవలం 5మందికి ఇచ్చి మమ్మల్ని చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే గ్రామంలో ఒకే కులానికి 5మందికి ఇచ్చి మిగతా కులాలను అవమానానికి గురి చేయడమే అని అన్నారు.బిసి బంధును కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారు అన్నారు.అంటే నాయిబ్రహ్మణుల ఓట్లు అవసరం లేదని నిలదిశారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తేరిచి బిసి బందు కాని డబుల్ బెడ్ రూమ్‌లు అర్హులైన ప్రతి ఒక నాయిబ్రహ్మణుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి నాయిబ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు నీలకంఠం,విష్ణు ప్రధాన కార్యదర్శి నీలకంఠం చెన్నయ్య,లింగారావుపల్లి నర్సింహ్మ, భిక్షపతి,అంజయ్య,పడకల్ మహేష్,వెంకటయ్య,పాల్గొన్నారు.

## గోలి శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు



**తలకొండపల్లి సెప్టెంబర్9,ప్రభాతవార్త :** రాష్ట్రపుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంచె రమేష్,కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ టికెట్ కోసం బుక్క వేణుగోపాల్ దరఖాస్తు



బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ సెప్టెంబర్9,ప్రభాతవార్త :** రాబోయే శాసనసభ ఎన్నికల్లో తనకు పోటి చేసే అవకాశం కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ పార్టీ అధిష్టాన వర్గానికి దరఖాస్తూ చేసుకున్నారు.శనివారం ఉదయం శంషాబాద్ మండలం నర్కుడలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో సిద్ధాంతి కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు చేసిన అనంతరం కార్యకర్తలతో భారీ ఊరేగింపుగా పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు.పార్టీ నాయకులు కార్యకర్తలు వెంట తరలిరాగా ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తన దరఖాస్తును అందజేశారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

**-తెలంగాణ దీక్ష గురువు శ్రీ బోజు మహారాజ్ పిలుపు**



తాటిగడ్డ తండాలో మాలాధారణకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేస్తున్న దీక్ష గురువులు,నాయకుల దృశ్యం

**నందిగామ సెప్టెంబర్9,ప్రభాతవార్త :** నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ యాంత్రిక జీవితానికి అలవాటుపడి దైవమార్గానికి దూరమవుతున్నారని ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో,సమాజంలో సుఖసంతోషాలు విరాజిల్లుతాయని తెలంగాణ దీక్ష గురువు శ్రీ బోజు మహారాజు అన్నారు. శనివారం నందిగామ మండలం తాటిగడ్డ తండాలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో శ్రీ జగదంభమాత,శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ మాలాధారణ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు.శ్రావణ మాసం పవిత్రరోజుల సందర్భంగా 41,21 రోజులు మాలధారణ చేసి భగవంతుని కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాలకు ,మద్యానికి మాంసహారాలు వంటి వ్యవసనాలకు దూరంగా ఉండి,సమస్త జీవుల పట్ల ప్రేమ,కరుణ కలిగిన ఉత్తమ గుణాలను అలవర్చుకోవాలని సూచించారు.భక్తిమార్గం అనుసరిస్తేనే ముక్తికి మార్గం దోరుకుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో దీక్ష గురువులు హేద్వే భావజీ,టిక్యా బావజీ,జెట్టావత్ రాందాస్,జాంప,లక్ష్మణ్ నాయక్,వార్డుమెంబర్లు గణేష్,శ్రీను నాయక్,కె.సక్రు,జెట్టావత్ గోవింద్,తావుర్యా, నర్సింహ్మ,బోజ,పరుశరాం,జె.శ్రీను నాయక్ (కారొబార్) లాల్‌సింగ్, హనుమంతు,లచ్చిరాం గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు సర్పంచ్ కృతజ్ఞతలు

**తలకొండపల్లి సెప్టెంబర్9,ప్రభాతవార్త :** తలకొండపల్లి గ్రామ అభివృద్ధికి నియోజకవర్గం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎస్‌బిఎఫ్ నిధులను 20లక్షల రూపాయలు మంజూరు చేశారు.అదేవిధంగా 10లక్షల రూపాయలను ప్రభుత్వ ఆస్పత్రికి మంజూరు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లలిత జ్యోతయ్య, యాదయ్య ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రబాబునాయుడి అరెస్టు అప్రజాస్వామికం

**-టీడీపీ కల్వకుర్తి ఇంఛార్జీ యాదిలాల్**



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ కల్వకుర్తి ఇంఛార్జీ అండేకర్ యాదిలాల్

**ఆమనగల్లు, సెప్టెంబర్9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్రజాస్వామిక ప్రభుత్వం రాజ్యమేలుతుందని టీడీపీ కల్వకుర్తి ఇంచార్జీ, న్యాయవాది అండేకర్ యాదిలాల్ ఆరోపించారు. గడిచిన నాల్గున్నర సంవత్సరాలుగా ఆంధ్రలో టీడీపీపై ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టింది తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం స్థానిక టీడీపీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును యావత్ తెలుగు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. చట్టాలకు తూట్లు పొడిచి ప్రోటోకాల్ పాటించకుండా, ఎలాంటి ఆధారాలు చూపకుండానే జగన్ ప్రభుత్వం చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ప్రజాసమస్యలకే ప్రాధాన్యతనిచ్చాడు గాని ఏనాడు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని అండేకర్ యాదిలాల్ కొనియాడారు. విజన్ కల్గిన నాయకుడిగా పేరుగాంచిన టీడీపీ అధినేతను వచ్చే ఎన్నికలలో ధైర్యంగా ఎదుర్కోలేక ముఖ్యమంత్రి జగన్ వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో పిచ్చోడి చేతిలో రాయి ఉన్న ఛంధంగా జగన్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరెస్టులను ప్రజలు స్వాగతించరని, ప్రజాసేవలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విజన్ కల్గిన నేతగా ఆదర్శంగా నిలిచారే తప్ప ఏనాడు నేరారోపణలు ఎదుర్కోలేదని యాదిలాల్ అన్నారు. చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి జగన్ ప్రభుత్వం చారిత్రాత్మక తప్పు చేశారన్నారు. జగన్ ప్రభుత్వం తెలుగు ప్రజలకు భేషరత్తుగా క్షమాపణలు చెప్పి చంద్రబాబునాయుడిని వెంటనే విడుదల చేయాలని యాదిలాల్ డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలో జగన్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అండేకర్ యాదిలాల్ జోస్యం చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కండెసత్యం,అర్థం నరసింహ్మా, చలిచీమల పెంటయ్య, పూసలి వెంకటేశ్, గుండ్రాతి కుమార్‌గౌడ్, తోట నరేశ్‌యాదవ్, మణి, నరసింహ్మా తదితరులు ఉన్నారు.

# నేటి సమాజం అంబేద్కర్ ఆలోచన విధానంలో నడవాలి

**-రాష్ట్ర కనీస వేతనాల సలహా మండల చైర్మన్ నారాయణ**



**మొయినాబాద్, సప్టెంబర్ 9, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ గారి యొక్క ఆలోచన విధానంలో నేటి సమాజం నడువాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండల చైర్మెన్ పులిమామిడి నారాయణ అన్నారు, శనివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో చేవెళ్ల నియోజకవర్గం ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆయనను కలిసారు, సెప్టెంబర్ 23,24 తేదిల్లో చేవెళ్ల శ్రీవెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగెటువంటి 5 జిల్లా మహసభలను విజయవంతం చేయడానికి ఆయనను ఆహ్వానించారు, 5వ జిల్లా మహసభల్లో రాష్ట్ర శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని కచ్చితంగా మీరు రావాలని ఆహ్వానించారు, ఈ సందర్భంగా పులిమామిడి నారాయణ మాట్లాడుతూ నేటి సమాజం అంబేద్కర్ గారి యొక్క ఆలోచన విధానంలో నడవడం ఎంతో అవసరమన్నారు, ప్రస్తుత సమాజంలో ఎదగాలన్నా, సమస్యల పై ఎదుర్కోవలన్నా, నేటి యువత అంబేద్కర్ గారి గూర్చిన చరిత్ర తెలుసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు, యువత చెడు మార్గాల్లో నడువకుండా, వారి యొక్క శక్తి, సామర్థ్యన్ని, ఈ దేశ అభివృద్ధికి, ఈ సమాజంలో సాటి మనిషికి మేలు చేసేలా ఉండాలన్నారు, ఈ కార్యాక్రమంలో ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బ్యేగరి రాజు, జిల్లా అధ్యక్షులు భ్యేగరి ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, చేవెళ్ల మండల అధ్యక్షులు వినోద్, మొయినాబాద్ మండల అధ్యక్షులు పాన్నగారి యాదగిరి, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు చేగరి లక్ష్మన్, కార్యాదర్శి తోండుపల్లి వివేకానంద, ఉపాధ్యాక్షులు మల్లేపల్లి శ్రీనివాస్, రాములు, రాజు, పాల్గోన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పౌష్టికాహారాన్ని అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీసుథ

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 09,(ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని పద్మారం సర్పంచ్ లక్ష్మిసుథ నర్సింహులు అన్నారు. శనివారం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాల వద్ద పోషన్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పని సరిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం కిశోర బాలికలకుచ గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగర్‌వాడి కార్యకర్త ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను సమకూర్చుకోవడం అభినందనీయం

**-మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**కందుకూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** యువత ఉపాధి అవకాశాలను సమకూర్చుకోవడంతో పాటు నలుగురికి ఉపాధి కల్పించేలా పని చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో యువనాయకులు మన్నె జయేందర్ ఏర్పాటు చేసిన జాన్సిరాణి ఫిలింగ్ స్టేషన్ (పెట్రోల్‌పంప్)ను జెడ్పిచైర్‌పర్సన్ డా తీగల అనితాహరినాద్‌రెడ్డి తో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జీవనోపాధి కోసం అనేక రకాల అవకాశాలు ఉంటాయని అందులో సమాజానికి ఉపయోగపడే మంచి అవకాశాలను ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ డి చంద్రశేఖర్, వైస్ చేర్మెన్ విజయేందర్‌రెడ్డి, విందో డైరెక్టర్‌లు, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



కందుకూరు మండల కేంద్రంలో ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి


## తీర్మలాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్

**షాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** షాబాద్ మండలం నాగర్‌గూడ మీదుగా తిర్మలాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి రాజేంద్రనగర్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బస్సుసౌకర్యం కల్పిస్తామని ఆర్టీసీ అధికారులు చెప్పిన హామీని అమలు చేయాలని సూచించారు. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లాలంటే కూడా ప్రైవేట్ ఆటోలపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. రాజేంద్రనగర్ డిపో బస్సులు తమ గ్రామం వరకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్,సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్, నర్లకుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన బానవత్ అంజమ్మ, నేనవత్ హాప్లి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులలో మనోధైర్యం కల్పించారు. తదుపరి వారి కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేల రూపాయలు ఇద్దరి కుటుంబాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజాదేవ, ఉపసర్పంచ్ రాములునాయక్, నాయకులు బిచ్య,హున్య, వీరయ్య, కృష్ణయ్య,గ్రామపెద్దలు పాల్గొన్నారు

## జన హృదయ నేత అంజయ్య యాదవ్

**-హ్యాట్రిక్ కొట్టి మంత్రి ఖాయమంటున్న అభిమానులు**



రంగాపూర్‌లో ముఖ్యమంత్రికి దన్యవాదాలు తెలుపుతూ మాట్లాడుతున్న సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,అభిమానులు

**నందిగామ సెప్టెంబర్9,ప్రభాతవార్త :** పేద ప్రజల గుండెల్లో చిరకాలం పదిలంగా స్థానం సంపాదించుకుని జన హృదయ విజేతగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిలిచారని,ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రికావడం ఖాయమని రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,వార్డు సభ్యుడు కల్వకొలు శేఖర్ గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నేత జంకల చంద్రశేఖర్‌లు దీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేక తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ఆది నుండి స్వరాష్ట్ర కళ నేరవేర్చేంత వరకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉన్నారన్నారు.నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తున్న అభివృద్ధి ప్రధాత అంజయ్య యాదవ్‌కు అధిష్టానవర్గం నాల్గోసారి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విజయానికి నాంది అని వారు అభివర్ణించారు.సిఎం కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో సాధించిన ప్రజాభివృద్ధి,సంక్షేమ పథకాలు మళ్లీ గెలిపిస్తాయని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు గులాభీ దళంలో పుల్‌జోష్‌తో అభిమానులు,బీఆర్ఎస్ కార్యకర్తలు ఆనందంలో ఉన్నారని ,ఎల్లవెళలా నియోజక వర్గం అభివృద్ధిని కాంక్షించే అంజన్నకు టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రికి వారు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి...

**-పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్**



పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకుంటున్న పత్యనాయక్

**ఆమనగల్లు, సెప్టెంబర్09, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న ఆదర్శవంతమైన పాలనను ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించడంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరికలతో రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదు అవుతున్నాయని ఆమనగల్లు బీఆర్ఎస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు, ఎస్సిఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ నేనావత్ పత్యనాయక్ అన్నారు. స్వల్పకాలంలోనే ప్రత్యేక రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. దశాబ్దాల అభివృద్ధిని కేవలం 9ఏళ్ళలోనే సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని పత్యనాయక్ కొనియాడారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన పలు కాలనీలకు చెందిన పలువురు మహిళలు, యువకులు, పురుషులు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో కొత్తగా చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతించారు. బీఆర్ఎస్ పార్టీ పాలన, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ నాయకత్వం పట్ల ప్రగాఢ విశ్వాసంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు కొత్తగా చేరినవారు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని వారు హామి ఇచ్చారు. కార్యక్రమంలో యూత్ వింగ్ అధ్యక్షుడు వడ్డె వెంకటేశ్, పూసలి సత్యం, మద్దూరి ఆనంద్, ఎంగలి రఘు, యాదగిరి, పూసలి భాస్కర్, ముక్కెరి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## వంతెన నిర్మాణ జాప్యంపై బిజెపి ఆందోళన



ఆమనగల్లులో ఆంధోళన చేస్తున్న బీజేపీ శ్రేణులు

**ఆమనగల్లు, సెప్టెంబర్09, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పరిధిలోని మేడిగడ్డ-శంకర్‌కొండ తండా గ్రామాల మధ్య ఉన్న కత్వా వాగుపై నిర్మించతలపెట్టిన వంతెన నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ బీజేపీ ఆంధోళన చేపట్టింది. బీజేపీ శ్రేణులు రాజీవ్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దగ్దం చేశారు. అంతకు ముందు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. 3.10కోట్ల నిధులు కేటాయించి ఏడాది గడుస్తున్నా కత్వా వాగు వంతెన నిర్మాణాన్ని ఎందుకు చేపట్టడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్ష్మణరావు, లక్ష్మణ్, దుర్గయ్య, శ్రీకాంత్‌సింగ్, నర్సింహ్మా, చెన్నకేశవులు, శ్రీనివాస్, కండెసాయి, రవిరాథోడ్, రవిందర్, భాస్కర్, నందు, గోపాల్, చంద్రు, మల్లయ్య, రాఘవేందర్ ఉన్నారు.

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం



వైద్యం శిభిరంలో పరీక్షలో నిర్వహిస్తున్న డాక్టర్‌లు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతంగా ముగిసింది. షాద్‌నగర్ వెనిషియ ధవాఖన వారి ఆద్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిభిరాన్ని సర్పంచ్ వెంకటస్వామి ప్రారంబించారు. గ్రామూనికి చెందిన 70మంది కంటి పరీక్షలు చేసుకున్నట్లు డాక్టర్ స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జబ్బార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, రాములు, యాదయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్యే టికెట్ కోసం జోరుగా దరఖాస్తులు



ధరఖాస్తు చేసుకుంటున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి.



ధరఖాస్తు చేసుకుంటున్న శ్రీవర్ధన్‌రెడ్డి.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త) :** ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్న తరుణంలో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి మొన్నటి వరకు ఒకటి రెండు ధరఖాస్తులు మాత్రమే వెళ్లాయి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా పదుల సంఖ్యలో బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌కు ధరఖాస్తులు చేసుకుంటున్నారు ఆ పార్టీ నాయకులు. కానీ శనివారం ఒక్కసారిగా షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నాయకులు అధిక సంఖ్యలో ధరఖాస్తులు చేసుకోవడం మొదలుపెట్టారు. శనివారం ఒక్కరోజే సుమారు 15 మంది వరకు ధరఖాస్తులు చేసుకోవడం విశేషం. అందులో పార్టీ సీనియర్ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, ఆశోక్, చెట్ల వెంకటేష్ తదితర నాయకులు ఎమ్మెల్యే టికెట్ కోసం ధరఖాస్తు చేసుకున్నారు. నిన్నటి వరకు గప్‌చుప్‌గా ఉన్న నాయకులు శనివారం ఒక్కసారిగా ధరఖాస్తులు అందజేయడంతో నియోజకవర్గంలో చర్చనీయశంమైంది. నేడు చివరి రోజు కావడంతో ఇంకెంత మంది ఆశవాహులు ధరఖాస్తు చేసుకుంటారోనని పార్టీ కార్యకర్తలు నాయకులు వాపోతున్నారు. ఏదిమైనా నియోజకవర్గం నుంచి గతంలో ఎన్నడు లేనివిధంగా ఈ సారి సామాన్య నాయకుల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ధరఖాస్తులు చేసుకోవడం పట్ల పలువురు విస్తుపోతున్నారు.

### నందిగామ నుండి దేపల్లే అశోక్ గౌడ్ దరఖాస్తు

**నందిగామ సెప్టెంబర్9,ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నేత దేపల్లే అశోక్ గౌడ్ రాబోయే 2023 సాదారణ ఎన్నికలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని శనివారం ఆయన దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.మూడు దశాబ్ధాలకుపైగా బిజెపిలో అనేక పదవులు,హోదాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేసినవారిలో అగ్రగన్యులుగా ముందువరుసలో ఉన్నారు.పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న తనకు అవకాశం ఇవ్వాలని పార్టీ శ్రేణులను మొరపెట్టుకుంటున్నారు.

### జిల్లెడు చౌదరిగూడ మండల నుండి...

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 09,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల సర్పంచ్ కమ్మరి భూపాలచారి షాద్‌నగక్ నియోజకవర్గం అసెంబ్లి స్థానానికి బీజెపి అభ్యర్థిగా ధరకాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తమకు బీజెపి టికెట్లు ఇవ్వాలని రాష్ట్ర నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అనోహారెడ్డి, అనిల్, నర్సింహులు, శ్రీశైలం, గోపాల్, యాదయ్య, భీమయ్య, వెంకటేష్, శ్రీను, కృష్ణయ్య, మురళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకుంటున్న దేపల్లే అశోక్ గౌడ్



బీజెపి అభ్యర్థిగా ధరకాస్తు చేసుకుంటున్న భూపాలచారి

# రేపటి నుండి పాంబండ రామలింగేశ్వర స్వామి చిన్న జాతర


పాంబండ రామలింగేశ్వర దేవస్థానం

**కుల్కచర్ల సెప్టెంబర్9,ప్రభాతవార్త :**
శ్రావణమాసం చివరి సోమవారం సందర్బంగా బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవకృప పొందాలని ఆలయ ఇవొ సుధాకర్,చైర్మన్ రాములు తెలిపారు.ఉగాది పర్వదినానికి ముందు 11 రోజులపాటు పెద్ద జాతరగా,శ్రావణమాసం సందర్బంగా చివరి సోమవారం నుండి 2రోజుల పాటు ఇలా దేవాలయంలో ప్రతి ఏటా రెండుసార్లు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.నెల రోజులపాటు భక్తులు భక్తి,శ్రద్దలతో,ఉపవాసాలతో దైవారాధనలో మునిగిన భక్తులకు సోమవారం శ్రావణమాసం పూర్తవుతుందని తెలిపారు.సోమవారం ఉదయం ఏకాదశ రుద్రాభిశేఖం,భక్తులకు సర్వదర్శనం, సాయంత్రం నాలుగు గంటలకు శకటోత్సవం (బండ్లు తిరుగుట) ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని,మంగళవారం సర్వదర్శనం ఉంటుదని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

### స్థల పురాణం
కుల్కచర్ల మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని బండవెల్కిచర్ల గ్రామంలోని ఏకశిలా పర్వతంపై వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ఘనమీయమైన చరిత్ర ఉంది.సుమారు కిలోమీటరు మేర విస్తరించిన ఏకశిలా పర్వతంపై స్వయంగా శ్రీరాముడే శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు చేశాడని స్థల పురాణం.బండ పాము ఆకారంలో వంకరలు తిరిగి ఉండటం బండ మధ్యలో నుండి పాము వెళ్లడంతో రెండుగా చీలిపోయింది అందుకు ఆలయం పాముబండగా ప్రసిద్ధి చెంది కాలక్రమేణా పాంబండగా మారిందని చెబుతారు .త్రేతాయుగంలో సీతమ్మను ఎత్తుకెళ్లిన రావణుడిని సంవరించి హత్యాపాప విమోచనానికై కోటి లింగాలను స్థాపించాలని బ్రహ్మర్షులు రాముడికి సూచిస్తారు.అందులో బాగంగానే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిది లోని బండవెల్చిర్లకు చేరుకుని కొన్నాళ్లు ఇక్కడే గడిపి లింగమూర్థిని ప్రతిష్టించి పూజలు నిర్వహించాడని చెబుతారు.ఆలయ వెనుక బాగంలో పుట్టు లింగం ఉంది ఇది సంవత్సరానికి కొంచెం పెరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు.పరిసరాల్లో బ్రమరాంభదేవి,ఆంజనేయ స్వామి ఆలయం,గుర్రపు గుహలు,శ్రీరాముడి పాదాలు,సిద్ది రామప్ప జీవ సమాది,నవగ్రహ విగ్రహలు, నాగదేవత వంటి పలు ఆలయాలు ఉన్నాయి.

### మహిమాన్వితం పుష్కరిణి
శ్రీరాముడు శివలింగాన్ని అభిషేకించడానికి స్వచ్చమైన జలం కోసం స్వయంగా తన బాణాన్ని సందించి ఆ రంధ్రం ద్వార వచ్చిన జలంతో అభిషేకం చేశాడని చెబుతారు.భూమి జాడ కూడా కనిపించని రాతి కొండపై పుష్కరిణి శ్రీరాముడి దివ్య మహిమలకు సాక్షాలు.ఆలయ దర్షణానికి వచ్చే భక్తులు పుష్కరిణిలో స్నానమాచరించి దర్షణానికి వెళతారు.పుస్కరిణిలోని నీటిని భక్తులు ఇంటికి తీసుకువెళ్లి ఇంట్లో పొలాల్లో చల్లుతారు.

**అభివృద్ధి దిశగా పాంబండ కార్యనిర్వహణాదికారి సుధాకర్**

**-శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు**
**-భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి**
**-ఆలయ కార్య నిర్వహణాధికారి సుధాకర్,చైర్మన్ రాములు**


రాతి బండపై కోనేరు

పాంబండ ఆలయం ఇదివరకటిలా కాకుండా దిన దినంగా అభివృద్ధి చెందుతుంది,స్థానిక నాయకుల సహకారాలతో ఇదివరకే ఆలయం చుట్టు ప్రక్కల విశాలమైన సిసి రోడ్లు బక్తులకు అవసరమగు తాగునీటితో పాటు బస చేసే వారికోసం విశాలమైన గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. నిర్మాణ దశలో ఉన్న కల్యాణ మంటపం మరికొద్ది రోజుల్లో పూర్తవుతుంది.15 రోజుల క్రితం దాత తుప్పలి అశోక్‌కుమార్ (ఉపాద్యాయుడు) సహకారంతో ఆలయ ముఖద్వారం కూడా పూర్తయ్యింది.రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తాం.

## వెండికొండ వద్ద మినీ బ్రిడ్జి ప్రారంభించిన ప్రకాష్ గౌడ్



**శంషాబాద్ సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :**
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని నరశీ వెండికొండ సిద్ధేశ్వర ఆలయం వదనద హిమాయత్ సాగర్ కాలువపై నూతనంగా నిర్మించిన మినీ బ్రిడ్జిను స్థానిక శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్‌లతో కలిసి బ్రిడ్జీని ప్రారంభించారు.25లక్షల రూపాయల మున్సిపల్ నిధుల ద్వారా దీనిని నిర్మించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... వెండికొండ సిద్ధేశ్వర ఆలయం శంషాబాద్ ప్రజలకు తలమానికమని దీనిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.ఎంతో సంతోషించదగిన విషయమని అన్నారు.కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రా రెడ్డి,కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్,వై.కుమార్,కో ఆప్షన్ మెంబర్ రాజేంద్రప్రసాద్,కవితా ప్రసాద్,ఆలయ ఫౌండర్ చైర్మన్ మడపతి నరేందర్, మున్సిపల్ నాయకులు తోకల మురళి యాదవ్,కొనమోల శ్రీనివాస్,కరణం జ్ఞానేశ్వర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం గర్భగుడిలో సిద్ధేశ్వర స్వామికి అభిషేకం చేశారు.

## భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి అభిషేకం
**-సల్వేంద్రిగూడలో నెలకొన్న పండగ వాతావరణం**


సల్వేంద్రిగూడలో పురాతన నాభి శిలకు పూజలు చేస్తున్న గ్రామస్థులు

**నందిగామ సెప్టెంబర్9,ప్రభాతవార్త :**
నందిగామ మండలం సల్వేంద్రి గూడ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను శనివారం మొదటిరోజు వేదబ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.గ్రామమహిళలు పవిత్ర జలాలతో బొడ్రాయికి అభిషేకం చేశారు.గ్రామస్థులను రైతులను చల్లంగా చూడాలని,ఆయురారోగ్యాలు,సిరిసంపదలు కల్గేలా దీవించమని వేడుకున్నారు.ఆదివారం ఉదయం జరిగే బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన శుభకార్యానికి గ్రామపెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ వేడుకల్లో సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ జింకల సుజాత చంద్రశేఖర్,మాజీ ఉప సర్పంచ్ తోట మహేందర్,నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్ గోపాల్,వార్డు మెంబర్‌లు కల్వకొలు శేఖర్ గౌడ్,మల్లేష్,రవి ,నాయకులు గోవు అంజనేయులు,గోవు నర్సింలు,అంజప్ప,శేఖరప్ప,నాగుల యాదయ్య,విజయ్, మల్లేష్, చరణ్,బలిజ బాబు,బలిజ రాజు,శ్రావణ్ కుమార్,గ్రామపెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు బట్టల పంపిణీ


ఆటో కార్మికులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 9. ప్రభాతవార్త ః**
కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలోని ఆటో కార్మికులకు యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు ఆటో మోటార్ రవాణా కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, ఆటో యూనియన్ నాయకులు ఎర్ర విజయ్‌రావు, వెంకటేష్ యాదవ్, మహేష్, రాజు, కృష్ణ ముదిరాజ్, నజీర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.


## పర్యావరణ పరిరక్షణపై అవగాహన
**మేడ్చల్, సెప్టెంబర్ 9. ప్రభాతవార్త ః**
కండ్లకోయలోని సిఎంఆర్ ఐటి కళాశాలలోని ఇకో క్లబ్, టీం ఆయుద ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో బహిరంగ తరగతులను నిర్వయించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, ఉన్నత విద్య, ఆరోగ్యకర జీవితం, యువతకు యోగా ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్బంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇకో క్లబ్, టీం ఆయుద బృందం సభ్యులు, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నఖిలీ వస్తువులు అమ్మితే కఠిన చర్యలు
**-కోడంగల్ సిఐ రాములు**


నఖిలీ వస్తువులను పట్టుకున్న పోలీసులు

**కోడంగల్ సెప్టెంబర్9,ప్రభాతవార్త :**
నఖిలీ వస్తువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కోడంగల్ సిఐ రాములు హెచ్చరించారు.శనివారం వికారాబాద్ జిల్లా కోడంగల్‌లో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నఖిలి చాయ్‌పత్తిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ ఇస్మాయిల్ అనే వ్యక్తి తాండూరు నుండి కోడంగల్‌కు నఖిలీ టీ పొడరు (1.53కిలోలు) తీసుకువస్తుండగా పోలీసులు,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నఖిలీ పస్తువులు ఎవరు అమ్మినా ఉపేక్షించేది లేదని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.అటువంటి వారిపై చట్టరిత్యా చర్యలు తప్పవని అన్నారు.

## సిఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం
**ఆమనగల్లు, సెప్టెంబర్09, ప్రభాతవార్త:**
టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టును అప్రజాస్వామిక చర్య అని కల్వకుర్తి టీడీపీ కన్వినర్ అండేకర్ యాదిలాల్ అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలిన ఆంధ్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ విపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు ప్రాధాన్యతనిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా ఆమనగల్లు మండల కేంద్రంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ చౌరస్తాలో వైఎస్ జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమానికి టీడీపీ కల్వకుర్తి ఇంఛార్జీ అండేకర్ యాదిలాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈమేరకు యాదిలాల్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడి అరెస్టును అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రజాసంక్షేమ విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడని, ఆంధ్రలో టీడీపీకి పెరుగుతున్న ఆదరణ చూసి జగన్ ప్రభుత్వం భయంతోనే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆంధ్రలో కక్ష సాధింపు పాలన సాగుతుందని, త్వరలోనే ఆంధ్ర ప్రజలు జగన్‌కు తగిన బుద్ది చెబుతారన్నారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కాలే మల్లయ్య, కండెసత్యం, అర్థం నరసింహ్మా, కండే భాస్కర్, పూసలి వెంకటేశ్, జగన్, గుండ్రాతి కుమార్‌గౌడ్, చలచీమల పెంటయ్య, పాండునాయక్, నరసింహ్మా, తోట నరేశ్‌యాదవ్, కాలే శివ, మహేందర్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, మణి, శేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లులో ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న తెలుగు తమ్ముళ్ళు

# పోచారం మున్సిపల్‌లో ఘనంగా మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు


రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సంస్కతి టౌన్‌షిప్‌లోని చిన్నారుల ఆనాథ ఆశ్రమంలో కేక్ కట్‌చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి 70 వ పుట్టిన రోజు సందర్భంగా శనివారం పోచారం మున్సిపల్ సంస్కతి టౌన్‌షిప్ పరిధిలోని ఆగాపే ఆనాథ ఆశ్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్నారులకు స్నాక్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారుల ఆనాథ ఆశ్రమానికి చేరుకుని మంత్రి పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులతో కేక్‌కట్‌చేయించి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుండి మంత్రి మల్లారెడ్డి భారీ మేజారిటీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. మంత్రి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనాథ పిల్లలకు చాక్లెట్లు, పండ్లు తదితర తినుబండారాలు పంపిణీ చేసిన అనంతరం మల్లారెడ్డి యూనివర్సిటీలో జరుగుతున్న మహాచండీయాగంలో పాల్గొని మంత్రిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షాలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, నర్రీ కాశయ్య, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, బి. సత్తిరెడ్డి, జితేందర్ నాయక్, బి. రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు. కాగా ఘట్‌కేసర్ మండలంలోని కాచవాని సింగారంలో మంత్రి పుట్టిన రోజు సందర్భంగా గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెముక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# కలిసి పనిచేద్దాం.. అభివృద్ధిసాధించుకుందాం

**-రాష్ట్ర భూగర్బ వనరుల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి**
**-తాండూరు ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి : రోహిత్‌రెడ్డి**


మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న నేతలు.

**తాండూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**
తాండూరు ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరం కలిసి పనిచేద్దామని .. అభివృద్ధి సాధించుకుందామని రాష్ట్ర సమాచార, గనులు, భుగర్బ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంత్రిగా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ మరో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తరువాత మొదటి సారి తాండూరుకు వచ్చిన వారిని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగం పలికారు. పట్టణంలోని విలియమూన్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు పెద్ద ఎత్తున స్వాగ ర్యాలీ నిర్వహించారు. పట్టనంలోని ఇందిరాచౌక్‌లో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలను గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంత అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్లాధి నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తనపై ఉన్న నమ్మకంతో రెండో సారి మంత్రిగా అవకాశం కల్పించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాండూరుతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించి కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేద్దామన్నారు. వచ్చే ఎన్నికల్లో తాండూరు ప్రాంతంలో పోటీ చేసేందుకు ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని అన్నారు. తాండూరులో బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఎంపీగా రంజిత్‌రెడ్డిని కూడా గెలిపించాలని తెలిపారు. ఎన్నికల తరువాత గ్రామాలలో పర్యటించి తాండూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, శ్రీశైల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్, పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యుం), వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు చూసే పార్టీలో చేరికలు


ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు నాయకులు

**తలకొండపల్లి సెప్టెంబర్9,ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసే పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు కల్వకోలు వెంకటేష్ ,తదితర నాయకులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీ చేరుతున్నారని అన్నారు.పార్టీలో చేరినవారు వెంకటపూర్ గ్రామ అధ్యక్షుడు దశరథ్,రజకం సంఘం నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## నేడు ఇబ్రహీంపట్నంకు మంత్రి సబితాఇంద్రారెడ్డి రాక
**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
నేడు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం,పంచాయితీరాజ్ క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివిజన్ కార్యాలయాన్ని మంత్రి సబితాఇంద్రారెడ్డి ఉదయం 10గంటలకు ప్రారంభించనున్నట్లు ఇబ్రహీంపట్నం పిఆర్ ఏఈ గుర్రం ఇంద్రసేనారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,జైపాల్ యాదవ్‌లు పాల్గొననున్నట్లు తెలిపారు.

## ఎక్సైజ్ శాఖ అధికారులు యువకుడిపై విశ్వరూపం
**పరిగి సెప్టెంబర్9,ప్రభాతవార్త :**
గిరిజన యువకుడిపై విచక్షణారహితంగా దాడి చేసి ప్రజాసంఘ నాయకులపై అక్రమ కేసులు పెట్టిన ఎక్సైజ్ శాఖ ఎస్సై సిఐలను సస్పెండ్ చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు.శనివారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో పాలశీతలికరణ కేంద్రంలో గిరిజన విద్యార్థి సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ....గత కొద్ది రోజుల క్రితం చౌడపూర్ మండల పరిధిలోని చాకల్పల్లి తండాకు చెందిన గిరిజన యువకుడిపై ఎక్సైజ్ శాఖ పోలీసులు విచక్షణ రహితంగా కొట్టి కేసు పెట్టడం జరిగింది.అతను బెల్లం మరియు నాటు సారా అమ్ముతున్నాడని అతని చితకబాదారు కాకపోతే అతను ఎలాంటి బెల్లం కాని నాటుసార కాని అమ్మడం లేదు ఎక్సైజ్ శాఖ పోలీసులే తప్పుడు సమాచారంతో వారిపై దారుణంగా దాడి చేయడం జరిగింది.దీన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రజాసంఘ నాయకులు మరియు ఒక ప్రజాప్రతినిధి భర్త మండల విద్యాధికారి వెళ్లి ఎక్సైజ్ శాఖ పోలీసులను ఎందుకు ఇంత దారుణంగా కొట్టారు అని అడిగితే అక్రమంగా 15మందిపై కేసులు నమోదు చేశారు.ఇందులో భాగంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ....ప్రజాస్వామ్య వ్యవస్థలో అడగడం కూడా ఒక తప్పేనా అని సంఘం నాయకులు మండిపడ్డారు.తక్షణమే పరిగి ఎక్సైజ్ శాఖ ఎస్ఐ సిఐలను సస్పెండ్ చేయాలని లేనియెడల జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గిరిజన విద్యార్థి సంఘం లంబాడీ కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నాలు రాసారోకోలు నిర్వహిస్తామని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ నాయక్,పెద్దెముల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,జిల్లా కార్యవర్గ సభ్యులు,అంబర్‌సింగ్ నాయక్,రమేష్ నాయక్,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

## సీపీఎస్‌ను రద్దు చేసి ఆదర్శంగా నిలవాలి
**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సంఘం నేతలు**


ఎమ్మెల్యేకు వివరాలను అందజేస్తున్న సంఘం నేతలు

**కోడంగల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. శనివారం కోడంగల్ నియోజకవర్గం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని టిఎస్‌సిపిఎస్‌ఈయు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా సంఘం జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల అనిల్ మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు జరిగేలా ప్రభుత్వం చోరవ చూపేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు. పాత పెన్షన్ విధానం అమలు చేస్తే ప్రభుత్వానికి ఎలాంటి నష్టం జరగదని వారు పూర్తి వివరాలను ఎమ్మెల్యేకు అందజేశారు. దేశంలో ఇప్పటి వరకు హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్, పంజాబ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానం అమలులో ఉందని మన రాష్ట్రంలో కూడ అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు మరహరినాథ్, క్రాంతి కుమార్, దినేష్, అశోక్‌కుమార్, లక్ష్మినారాయణ, కరుణాకర్, రమేష్, క్రిష్ణ, మల్లేష్, రాఘువేంద్ర ప్రసాద్, రాఘవేందర్, నాగప్ప పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ


చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి.


**దోమ.సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**
మండల పరిదిలోని ఆయా గ్రామాలలో అనారోగ్యంతో పాటు,వివిద సమస్యలతో బాదపడుతున్న వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయనిది నుండి చెక్కులు మంజూరు అయ్యాయి. మంజూరు అయ్యిన చెక్కులను శనివారం నాడు పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తమ నివాసంలో బాదిత వ్యక్తులకు అందజేశారు.ఈ సందర్బముగ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలందరికి అన్ని రకాలుగా సహాయం అందించడము జరుగుతుందని అన్నారు.దోమ మండల పరిదిలోని 11 మందికి 9 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడము తెలిపారు.ఈ కార్యక్రమంలో దోమమండల సర్పంచుల సంఘం అద్యక్షులు రాజిరెడ్డి,బిఆర్ఎస్‌మండలపార్టీ అద్యక్షులు గోపాల్‌గౌడ్,మాజి అద్యక్షులు హన్మంతునాయక్ తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి నుండి మురళీకృష్ణగౌడ్ దరఖాస్తు


దరఖాస్తును అందజేస్తున్న మురళీగౌడ్

**తాండూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**
తాండూరు శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ పార్టీ నుండి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణగౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీలో చేరిన మురళీగౌడ్‌ను పార్టీ అధిష్టానం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించింది. బీజేపీ పార్టీ నుండి ఎమెమ్ల్యే అభ్యర్థిగా బరిలో నిలిచేందకు శనివారం దరఖాస్తు చేసుకున్నారు.

## ముదిరాజుల హక్కుల సాధనకు ముందుకు రావాలి
**-రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మంతు ముదిరాజ్**
**దోమ.సెప్టెంబర్ 9 ప్రభాతవార్త.**
ముదిరాజ్ హక్కుల సాదనకు ప్రతి ఒక్కరు పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైనదని ముదిరాజ్ సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు హన్మంతు ముదిరాజ్ పిలుపునిచ్చారు.శనివారం నాడు దోమ మడల పరిదిలోని బాస్పల్లి,బోంపల్లి,దొంగయెన్కెపల్లి గ్రామాలలో ముదిరాజ్ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బముగ మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజ్‌ల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికి ఏ ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదని అన్నారు.రిజ్వరేషన్ల అమలులో చిన్నచూపు చూస్తున్నారని బిసి(డి) నుండి ఏ గ్రూపునకు మార్చుటకు ప్రభుత్వాలు సహకరించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై పలుమార్లు దర్నాలు,ర్యాలీలు చేపటిన కూడ స్పందన లేదని మండిపడ్డారు.గత 15 సంవత్సరాలుగా ముదిరాజ్‌ల హక్కుల కోసం పోరాటం చేస్తున్నప్పటికి అన్ని పార్టీల ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ముదిరాజ్ హక్కుల సాదన కోసం ఈ నెల 15 న పర్గిలోని అంబేద్కర్ చౌరస్తాలో నుండి ర్యాలీతో పాటు సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అందరు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాలుకా అద్యక్షులు రామస్వామి,దోమ మండల కార్యదర్శి చందు,సలహాదారు. బిచ్చయ్య, చంద్రశేఖర్, యాదయ్య,జంగయ్య,నర్సి ములు,బాబు,కృష్ణయ్య,శ్రీనివాస్,రాములు,రాఘవేందర్,గోపాల్,తదితరులు పాల్గోన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హన్మంతు ముదిరాజ్.